Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143




Associate Editor : K L Krishnam Raju Volume : 6 issue: 281 Price : 3/- Pages : 4 Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు సంపుటి : 6 సంచిక :281 శనివారం 11 అక్టోబర్ 2025 వెల : 3 పేజీలు : 4



## టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులతో రండి

**కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తుంది**

**అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులతో మంత్రి సవిత**

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహమందిస్తోందన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు మంత్రి సవితను శుక్రవారం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులు కలిశారు. హిందూపురంలోని ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ పార్క్ లో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్నట్లు - మిగతా3లో

## పోర్టులు.. ఎయిర్ పోర్టులతో

# ఆర్థికాభివృద్ధి

- ఇథనాల్ ప్లాంట్లతో పర్యావరణానికి మేలు
- పశు పోషణతో పాడి రైతులకు లబ్ధి
- విశ్వసముద్ర గ్రూప్ కు చెందిన వివిధ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- "నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి
- కష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివద్ధికి కీలకంగా మారతాయి.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, నెల్లూరు**

పోర్టులు, ఎయిర్ పోర్టులతో రాష్ట్రం ఆర్థికాభివద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులను శుక్రవారం సీఎం ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి.. పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజ పట్నం పోర్టులు జిల్లా అభివద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. - మిగతా3లో



## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై పిటిషన్లు

- కేంద్రానికి 'సుప్రీం' కీలక ఆదేశాలు..!
- పిటిషన్లపై స్పందన చెప్పాలంటూ కేంద్రానికి నాలుగు వారాల గడువు
- 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పిటిషన్లు

## ఏపీలో రూ. 1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులకు

# కేబినెట్ ఆమోదం

- 78,771 ఉద్యోగాల ఎంపికకూ గ్రీన్ సిగ్నల్
- అనంతపురం జిల్లా టేకులోడులో ఏరోస్పేస్ తయారీ పరిశ్రమ ఏర్పాటు
- టేకులోడులో ఏరోస్పేస్ – ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమల స్థాపనకు ఆమోదం
- ఈ ప్రాజెక్టులు మొత్తం 5,800 కోట్ల రూపాయల పెట్టుబడి లక్ష్యంగా 6,646 మందికి ఉపాధి అవకాశాలు 56,353 ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా 8,186 కోట్ల రూపాయల పెట్టుబడులను అవకాశం కల్పిస్తూ ఈ కేటాయింపులు




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో రూ. 1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 78,771 ఉద్యోగాల భర్తీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకున్నారు. ఆ వివరాలను సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. అనకాపల్లి జిల్లాలో అధునాతన కార్బన్ కాంప్లెక్స్ తయారీ, పలనాడు జిల్లాలో సిమెంట్ ప్లాంట్ మరియు గుడిపల్లి, అనంతపురం జిల్లా టేకులోడులో ఏరోస్పేస్ – ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమల స్థాపనకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం



## పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది

- నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారు
- విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారు
- తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలి
- మానసిక వ్యాధులతో బాధ పడేవారి సంఖ్య పెరుగుతోంది
- మన దేశంలో 15 కోట్ల మంది మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నారు
- సమాజంపై కూడా వీరి ప్రభావం చాలా ఉంది




## త్వరలో దేశవ్యాప్తంగా 'సర్'

- వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం
- స్థానిక ఎన్నికలు, ఎన్నికలు జరగనున్న, జరుగుతున్న రాష్ట్రాల్లో స్పెషల్ డ్రైవ్
- ఎన్నికల యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలతో బిజీగా ఉందని.. దాంతో సర్‌పై దృష్టి పెట్టలేం
- వచ్చే ఏడాది అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

## ఎలక్ట్రానిక్ వస్తువుల మేళలో ప్రజల ఉత్సాహం

**జీఎస్టీ తగ్గింపుపై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబరు 10:**

రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు కుప్పం పట్టణంలో ఎలక్ట్రానిక్ వస్తువుల మేళ ఘనంగా నిర్వహించబడింది. కుప్పం మండల సమావేశ మందిరంలో జరిగిన ఈ మేళలో స్థానిక వ్యాపారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శనను వీక్షించారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిందని పాల్గొన్న వారు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల సామాన్య కుటుంబాలు స్మార్ట్ టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, మొబైల్ పరికరాలు వంటి వస్తువులను సులభంగా కొనుగోలు చేయగలుగుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల పట్ల ప్రభుత్వ కట్టుబాటును ప్రశంసించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్, టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, కడ సభ్యులు రాజకుమార్, మున్సిపాలిటీ ఛైర్మన్ సెల్వరాజ్, పార్టీ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, సత్యేంద్రశేఖర్, ఆర్.ఆర్. రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణాత్మక నిర్ణయాలు ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పులు తీసుకువస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో కుప్పం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎలక్ట్రానిక్ వస్తువులపై ప్రత్యేక రాయితీల వివరాలను నిర్వాహకులు ప్రకటించారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో పురుషోత్తం సలహా మేరకు ఏవో నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మోహన్ మురళి, సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారి అనిత, ఏపిఎం పరశురాం రెడ్డి, డ్వాక్రా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తి ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం శుక్రవారం ఏరియా హాస్పిటల్ శ్రీకాళహస్తిలో జరిగినది. మానసిక ఆరోగ్యం గురించి నినాదాలు, సూచనలు ప్రజలకు వివరించారు. హాస్పిటల్ ముందు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్ఇంటెండెంట్ డా.వై. మురళి కృష్ణ, ఇన్ చార్జి ఆర్.యం.ఓ.డా.కె.మణి, డాక్టర్లు నర్సింగ్ సూపర్ఇంటెండెంట్ గ్రేడ్ –2 రత్న కుమారి, ప్రభుత్వ ఆసుపత్రి హెచ్ఎస్ కమిటీ సభ్యుడు గరికపాటి రమేష్ బాబు, న్యాయవాదులు తదితరులు పాల్గొనారు.

### రేణిగుంటలో హత్య సంచలనం

## గువ్వల కాలనీ ప్రజల్లో భయం





**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్10 :**
రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ పరిధిలోని గువ్వల కాలనీలో శుక్రవారం జరిగిన దారుణహత్య స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గువ్వల కాలనీలో నివాసం ఉంటున్న మేస్త్రి అనే వ్యక్తి వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో శ్రీహరి అనే వ్యక్తిపై దాడికి దిగాడు. పూసలు తెంపే కత్తితో శ్రీహరి గొంతు భాగంలో గట్టిగా పొడవడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలాడు. స్థానికులు గాయపడిన శ్రీహరిని 108 అంబులెన్స్‌లో తిరుపతి రుయాఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రీహరి మృతిచెంది నట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు మేస్త్రిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక సమాచారం మేరకు వ్యక్తిగత కారణాలే హత్యకు దారితీశాయని పోలీసులు భావిస్తున్నారు. పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి డైరెక్టర్ యం.సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తి గత వైసీపీపాలకులు రాష్ట్రా న్ని ఆర్థికంగా దివాలా తీయించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చివేశారని, కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య పేర్కొన్నారు. మహిళా సంక్షేమం దిశగా దీపం–2 పథ కం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు అంద చేస్తున్నామని, తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతీ విద్యార్థికి నగదును అంద చేశామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేలు అందచేస్తున్నామన్నారు. అదే విధంగా ఆగష్టు 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్ అయ్యిందన్నారు. ఆటో డ్రైవర్ల ఉపాధికి భరోసాగా వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు వారికి అందజేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను వదిలి యువతకు మేలు చేసిన ప్రభుత్వమన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పాలన చేస్తు న్నామని ఆయన అన్నారు.

### ఏనుగుల దాడి బాధిత రైతులకు అండగా

## ఎమ్మెల్యే నష్టపరిహారం చెక్కుల పంపిణీ



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్10 :**
రేణిగుంట మండలంలోని మామండూరు గ్రామంలో ఏనుగు దాడితో నష్టపోయిన రైతులకు ఉపశమనం.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా మామండూరు గ్రామంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.మొత్తం రూ.2,25,500 విలువైన చెక్కులు 16 మంది రైతులకు అందజేశారు. మామండూరు గ్రామ పరిధిలో ఏనుగులు మామిడి తోటలపై దాడి చేసి తీవ్ర నష్టం కలిగించాయి.ఈ ఘటనలో పంటలు ధ్వంసం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైతులకు ఉపశమనం కలిగిస్తూ ప్రభుత్వం నష్టపరి హారం మంజూరు చేసింది. భవిష్యత్తులో ఏనుగు దాడులు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపామండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా,గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్బరాయలాచారి, ఉపాధ్యక్షుడు మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళలకు పోషకాహార కిట్స్ పంపిణీ




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తి ఏకం యూ.ఎస్.ఏ వారి ఆర్థిక సహకారంతో సోసియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రేణిగుంట మండలం పద్మానగర్, చుట్టు పక్కల ఉన్న ఐదు గ్రామాల్లో ఉన్న 30 మంది గర్భవతులకు18 రకాల పోషకాహార కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏకం యూ.ఎస్.ఏ సంస్థ అధ్యక్షులు డాక్టర్ నీలిమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలిమారెడ్డి మాట్లాడు తూ ఏకం యూ.ఎస్.ఏ సంస్థ మహిళలు, పిల్లలు,దివ్యాంగుల సంస్థకోసం పనిచేసే టువంటి సంస్థ దానిలో భాగంగా సిర్డ్స్ సంస్థ ద్వారా 30 మంది మహిళలకు పోషకాహార కిట్స్ అందజేశాము. దీనిని గర్భిణీ మహిళలందరూ వినియోగించుకుని పప్పు దినుసులు నానబెట్టి ప్రతి రోజు తినాలి అలాగే ఉడకబెట్టిన కోడిగుడ్లు కూడా తింటే రక్తహీనత ఉండదని పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పద్మా నగర్ ఏఎన్ఎం ఉషారాణి మాట్లాడుతూ ఏకం సంస్థ ద్వారా సిర్డ్స్ సంస్థ 18 రకాల వస్తువులు ఇవ్వడం చాలా అభినందనీయమని గర్భవతులందరూ కూడా రక్తపరీక్షలు చేసుకుని సిర్డ్స్ సంస్థ ఇచ్చిన పప్పు దినుసులు మరియు ఆకుకూరలు డ్రైఫ్రూట్స్ ప్రతిరోజు తినాలని అప్పుడే పిల్లల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సిర్డ్స్ సంస్థ కార్యదర్శి మరుపూరి హేమశేఖర్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం 100 మంది గర్భిణీ మహిళలకు పోషకాహార కిట్స్ అందజేస్తామని అందులో భాగంగా ఏకం యూ.ఎస్.ఏ వారి ద్వారా 30 మంది మహిళలకి 18 రకాల కిట్స్ అందజేశామని తెలుపుతూ పుట్టబోయే బిడ్డ, తల్లి ఆరోగ్యంగా ఆరోగ్యంగా ఉండాలని ఈ కార్యక్రమం సిర్డ్స్ సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం అందించిన ఏకం యూ.ఎస్.ఏ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు శివగంగా, సిర్డ్స్ సంస్థ కోఆర్డినేటర్స్ తేజోవతి, హరిబాబు, పద్మనగర్ ఆశా వర్కర్స్ జహారాబీ, సుమలత పాల్గొన్నారు.

## బోధ నేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం ఫ్యాప్టో



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
బోధనేతల కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు మండల ఫ్యాప్టో నాయకుడు లింగ మూర్తి అన్నారు. బోధనేతర పనులకు స్వస్తి పలుకుతామంటూ శుక్రవారం వారు స్థానిక ఎంఈఓకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకం నకు సంబంధించిన పనులుమాత్రమే ఉపాధ్యాయులుచేపడుతారన్నారు. మూల్యాంకనానికి సంబంధించిన పరీక్షల నిర్వహణకు తప్ప ఏ ఇతర బోధనేతర పనులకు తాము స్వస్తి పలుకుతున్నట్లు వివరించారు, అవసరమైన గూగుల్ సీట్లు నింపడం విద్యాశక్తి జీఎస్టీ 2.0 లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను చేపట్టబోమని తెలియజేశారు. అనంతరం ఎంఈఓకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల టాప్టు నాయకులు జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, మునిరాజా, బాబు రమేష్, నాగరత్నమ్మ, సుమిత్ర, మోహన్, శివశంకర్‌రెడ్డి, రాధాకృష్ణ, రమణప్ప, హరినాథ్, రమేష్, అర్జు న్నాయక్, రాజేష్, మనోహర్ రాణి, శంకర్నాయక్, లక్ష్మీపతి,వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా బాణాసంచా రవాణా

### రేణిగుంట, తిరుపతిలో పోలీసుల దాడులు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10 :**
తిరుపతి జిల్లా పోలీసులు లైసెన్స్ లేకుండా పటాసులు, బాణాసంచా రవాణా చేస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు, అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కంటైనర్, అలాగే రేణిగుంట అర్బన్ పోలీస్ పరిధిలో ఒక లారీలో భారీ మొత్తంలో పటాకులు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించి, పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై ఎక్సప్లోసివ్స్ యాక్ట్,1884, ఎక్సప్లోసివ్స్ రూల్స్, 2008 మరియు బిఎన్ఎస్ఎస్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, బాధ్యులపై చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు హెచ్చరిస్తూ లైసెన్స్ లేకుండా పటాసుల ఉత్పత్తి, నిల్వ లేదా రవాణా తీవ్ర నేరం. ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిని ఉపేక్షించము.ప్రజలు చట్టాన్ని గౌరవించి, భద్రతకై పోలీసులకు సహకరించాలని తెలిపారు. లైసెన్స్ లేని బాణాసంచా కొనుగోలు చేయవద్దు. ఎవరైనా అక్రమంగా నిల్వ/రవాణా చేస్తే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్పై స్థానిక ఎంపీడీవో కార్యాల ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0లో ధరలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 వల్ల సామాన్యులకు లాభదాయకమన్నారు. నిత్యవసర సరుకుల నుంచి ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్స్ వంటి వస్తువులు మందులు వంటివి నూతనంగా ప్రవేశపెట్టిన జిఎస్టి 2.0 ద్వారా తగ్గింపు ధరలకు విక్రయిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఎండి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు కార్యదర్శులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ కే రమణారెడ్డి జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోటలో హరిహర హనుమదీశ్వర అయ్యప్ప సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏ కొత్తకోటలో నిర్మాణంలో ఉన్న పలు ఆలయాల ఆవరణంలో కూటమి పార్టీల నాయకులు సన్నిహితుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి. భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు, ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్.కె వెంకటరమణారెడ్డి ప్రసంగిస్తూ తన జీవితకాలం ఆలయాల పునర్నిర్మాణానికి ప్రజాసేవకు అంకితం చేస్తానని అన్నారు ఏ కొత్తకోటలో ఆలయాలతో పాటు పేద ప్రజల వివాహ మహోత్సవాలకు కళ్యాణ మండపాన్ని సైతం నిర్మిస్తున్నట్లు వివరించారు. కళ్యాణ మండపంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు, కూటమి ప్రభుత్వ హయాంలో శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు, ఈ సందర్భంగా ఆయన బోయకొండ గంగమ్మ ఆశీస్సులు కోసం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి మాజీ బోయకొండ చైర్మన్ రతీ దేవి సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు కూటమి పార్టీల నాయకులు జల్లి మనోహర ఏటవాకిలి సోమశేఖర్ రెడ్డి పుంగనూరు నియోజకవర్గ బిజెపి నాయకుడు అయుబ్ ఖాన్ వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఎస్కేఆర్ సన్నిహితులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ నటుడు ఆలీ జన్మదిన వేడుకలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**
అన్నమయ్యజిల్లా పీలేరు సినీ నటుడు ఆలీ జన్మదిన వేడుకలు వాల్మీకిపురం షిరిడి సాయిబాబా ఆలయంలో పీలేరు సర్పంచ్ హాబీబ్ భాష ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ కలీం తదితరులు పాల్గొన్నారు.

### అమర హాస్పిటల్‌లో అరుదైన

## హృదయ శస్త్రచికిత్స విజయవంతం

### జపాన్ నిపుణుడి చేత కాంప్లెక్స్ సీటీఓ ప్రొసీజర్ విజయవంతం

### అమరా హాస్పిటల్‌లో మరో వైద్య మైలురాయి

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్10 :**



రేణిగుంటలోని అమర హాస్పిటల్‌లో మరోసారి వైద్య విజయం సాధించారు. గుండె రక్తనాళాలు పూర్తిగా వంద శాతం మూసుకుపోయిన మూడు క్లిష్టమైన కేసులను కాంప్లెక్స్ సీటీఓ (క్రోనిక్ టోటల్ ఒకౌలుషన్) ప్రొసీజర్ ద్వారా విజయవంతంగా సరిచేశారు. ఈ అత్యంత సవాలుతో కూడిన ప్రొసీజర్‌ను జపాన్‌కు చెందిన ప్రసిద్ధ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. సెరికావా టకేశి అమర హాస్పిటల్‌లో ప్రత్యక్షంగా నిర్వహించారు. ఆయనతో పాటు డా.వెంకట శివకృష్ణ కె (హెచ్ ఓడి ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ),డా. వెంకటేష్ గురజాల, డా. నౌషాద్‌లతో కూడిన వైద్య బృందం పాల్గొంది. అమరా చైర్మన్ డా.ప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ డా. రమాదేవి గౌరినేని,సీఓఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అమరా హాస్పిటల్ అత్యాధునిక సాంకేతిక పరికరాలతో, నిపుణ వైద్యులతో ఇలాంటి క్లిష్టమైన కేసులు విజయవంతంగా చేయగలుగుతున్నామని తెలి పారు .డా.సెరికావా టకేశి మాట్లాడుతూ అమరా హాస్పిటల్‌లో నిర్వహించిన కాంప్లెక్స్ సీటీఓ వర్క్‌షాప్‌లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ఇక్కడి వైద్య బృందంతో కలిసి పనిచేయడం, పరికరాలు ఉపయోగించడం కొత్త అనుభవాన్ని ఇచ్చింది అని పేర్కొన్నారు.

# పోర్టులు.. ఎయిర్ పోర్టులతో ఆర్థికాభివృద్ధి



-మొదటిపేజీ తరువాయి

బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ , క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం.” అని ముఖ్యమంత్రి చెప్పారు. “ఏ ప్రాజెక్టులు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతోపాటు... పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతోంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. పవర్ ఆఫ్ బుల్ అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం.” అని ముఖ్యమంత్రి వివరించారు. “విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది” అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

# ఏపీలో రూ. 1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం



-మొదటిపేజీ తరువాయి

6,646 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ప్రకాశం జిల్లాలో ప్రొపెల్లెంట్ ప్లాంట్ కు, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక ఎస్టేట్ అభివద్ధికి, విశాఖపట్నం జిల్లాలో పారిశ్రామిక - లాజిస్టిక్స్ హబ్ కు, కర్నూలు జిల్లాలో ఇన్నోవేషన్ సెంటర్ కు, విజయనగరం జిల్లాలో ప్రైవేట్ మెగా పార్క్ కు భూమి కేటాయింపుకు అనుమతులు ఇవ్వబడ్డాయి. 56,353 ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా 8,186 కోట్ల రూపాయల పెట్టుబడులను అవకాశం కల్పిస్తూ ఈ కేటాయింపులు జరిగాయి. విశాఖపట్నంలో డేటా సెంటర్ మరియు ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి ఆమోదం లబించింది. అమరావతిలో 4%-%స్టార్ హొటళ్ళు, విశాఖపట్నం జిల్లా అరకు వ్యాలీలో ఒక లగ్జరీ రిసార్ట్, శ్రీశైలం (నంద్యాల జిల్లా)లో 3%-%స్టార్ హొటల్ మరియు కాకినాడ జిల్లాలో ఒక కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం లబించింది. సౌర విద్యుత్ మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు అనంతపురం, విజయనగరం, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోను, కర్నూలు, ఏలూరు మరియు చిత్తూరు జిల్లాల్లో ఆహార ప్రాసెసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం లబించింది. ఆంధ్రప్రదేశ్ టెక్ హబ్‌లకు భూమి ప్రోత్సాహకం విధానం (4.0) 2024%-% 29 టైర్%-%2 నగరాల్లో రాష్ట్ర పోటీతత్వాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధానం మధ్య తరహా సంస్థలు మరియు అభివద్ధి చెందుతున్న రంగాలకు ఎకరానికి రూ.4 కోట్ల చొప్పున పెట్టుబడికి సిద్ధంగా ఉన్న భూమిని అందిస్తుంది, 500 ఉద్యోగాలు మరియు 12 నెలల్లో ప్రాజెక్ట్ కార్యాచరణకు హామీ ఇస్తుంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ. 87,520 కోట్ల భారీ పెట్టుబడితో నాలుగు వందల ఎనభై ఎకరాల్లో విస్తరించి ఉన్న అత్యాధునిక డేటా సెంటర్ సౌకర్యాలను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రెండు వందల ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు వేలాది పరోక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. నెదర్లాండ్స్, వర్జీనియా మరియు తైవాన్ వంటి ప్రాంతాలలో గూగుల్ డేటా సెంటర్ పెట్టుబడులు స్థిరంగా పరివర్తన ప్రయోజనాలను అందించిన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ కూడా ఇలాంటి అభివద్ధి లాభాలను అనుభవించడానికి సిద్ధంగా ఉంది.ఈ డేటా సెంటర్ సౌకర్యాలు నిర్మాణం, తయారీ మరియు ఐఖీ సేవలు వంటి రంగాలలో అధిక నాణ్యత గల ఉపాధిని సష్టిస్తాయి. అదే సమయంలో రాష్ట్ర డిజిటల్ మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచుతాయి. అధునాతన సాంకేతికతలు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఆధారిత సామర్థ్యాల ఉనికి ఆవిష్కరణలను వేగవంతం చేస్తుంది, మరింత పెట్టుబడులను ఆకర్షిస్తుంది మరియు స్థానిక సంస్థలకు సాంకేతిక శక్తిని అందిస్తుంది. అనకాపల్లిలో యాభై ఐదు వేల కోట్ల ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కోసం %వీ%/టఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్‌కు దశల వారీగా చేసిన భూమి చెల్లింపులపై రూ. 12.58 కోట్ల వడ్డీ మినహాయింపు మంజూరు చేయబడింది. రామయపట్నం రిఫైనరీ స్థలంలో రోడ్డు రీఅలైన్‌మెంట్ కోసం %వీ%/టభారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అభ్యర్థన ఆమోదించబడింది, అభివద్ధి వ్యయం రూ. 113 కోట్లను ఆ్కఇఔ భరిస్తుంది. నాయుడుపేటలో కార్బన్ బ్లాక్ ప్లాంట్ కోసం %వీ%/ట్కఇఆఔ కెమికల్ లిమిటెడ్ యొక్క రూ. 2,717 కోట్ల సవరించిన పెట్టుబడి ప్రతిపాదన సర్దుబాటు చేసిన కాలపరిమితులతో అంగీకరించబడింది. %వీ%/టభారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మార్చి 2029 నాటికి రూ. 1400 కోట్లు పెట్టుబడికి సంబంధించిన ప్రోత్సాహకాల అభ్యర్థన ఆమోదించబడింది. అమరావతిలో దస్పల్ల అమరావతి హొటల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 4%-%స్టార్ హొటల్ (దస్పల్ల బ్రాండ్) అభివద్ధికై ప్రోత్సాహకాలు అందించేందుకు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా రూ.200 కోట్ల పెట్టుబడి, 400 మందికి ఉద్యోగ అవకాశాలు. అమరావతి ప్రభుత్వ సముదాయ ప్రాంతంలో అమరావతిలో గవర్నర్ నివాస సముదాయం, గవర్నర్ మాన్షన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ ఆఫీస్ మరియు ఆఫీషియల్స్ %-% స్టాఫ్ క్వార్టర్స్ మొదలైనవాటితో కూడిన నిర్మాణ పనులకు రూ.212.22 కోట్ల పరిపాలనా ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## వర్షంలోనే రోడ్డుపనులు ప్రజల ఫిర్యాదుకు వెంటనే స్పందన



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబరు 10:**
కుప్పం పట్టణంలో ప్రజల సూచనతో వెంటనే చర్య తీసుకుంటూ అధికారులు రోడ్డుపనులు చేపట్టారు. నిన్న రాత్రి కుప్పం ఎమ్మార్వో కార్యాలయం ముందు మరియు గర్ల్స్ హైస్కూల్ సమీపంలోని ఆర్అండ్‌బీ రోడ్డులో ఏర్పడిన గుంతలను ప్రజలు గుర్తించి సమస్యను తెలియ జేశారు. వర్షం పడుతున్న సమయంలోనే ఆర్ అండ్‌బీ శాఖ సహకారంతో డ్యామేజ్ అయిన గుంతలను పూడ్చే పనులు ప్రారంభమయ్యాయి. దీంతో అక్కడి వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కొంతవరకు తగ్గాయి. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనారిటీ అధ్యక్షుడు జాకీర్, విస్తరణ కమిటీ సభ్యుడు మంజునాథ పాల్గొ న్నారు. అధికారులు ప్రజలతో కలిసి రాత్రివేళలోనే చర్యలు తీసుకోవడం స్థానిక ప్రజల్లో ప్రశంసలు పొందింది. ప్రజలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించిన మున్సిపల్ బృందానికి ధన్య వాదాలు తెలిపారు. కుప్పం పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి గుంతలు పూడ్చే చర్యలు త్వరితగతిన చేపట్టాలని ప్రజలు అభిలషిస్తున్నారు.

## వీకోటలో సూపర్ జీఎస్టీ పై అవగాహన సదస్సు

**వీకోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**



వి.కోట దుర్గానగర్లోని దుర్గామాత ఆలయ భవనంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అంశాలపై ప్రజలకు వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. నోడల్ అధికారి యుగంధర్ నాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం జీఎస్టీ స్లాబుల్లో సవరణలు తేవడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నదని స్వదేశీ వస్తువుల వినియోగం పెంచేలా.. భారీగా పన్నులు తగ్గించింది . తగ్గించిన జీఎస్టీ ల ద్వారా ప్రభుత్వానికి నష్టం వచ్చినా ,ప్రజలు ఆర్థికంగా లాభం చెందాలని ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది అని తెలిపారు.

## డప్పు కళాకారుల
# ఐక్యమత్యమే శక్తి - కన్నన్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబరు 10:**
కుప్పం నియోజకవర్గ పరిధిలోని డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి వారి ఐక్యమత్యమే ప్రధాన మార్గమని దళిత నాయకులు, దళిత యువజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నన్ తెలిపారు. శుక్రవారం కుప్పం పట్టణంలోని శ్రీ రాజావారి పార్కు లోని కమ్యూనిటీ భవనంలో మండల పరిధిలోని డప్పు కళాకారులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్నన్‌ను డప్పు కళాకారులు ఘనంగా సన్మానించారు. అనంతరం కళాకారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన వివిధ రకాల ప్రయోజనాలు, పథకాలు ఇంకా చేరని విషయాన్ని వివరించి సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన కన్నన్ మాట్లాడుతూ “డప్పు కళాకారుల సమస్యలు ఎంతో కాలంగా విస్మృతిలో పడ్డాయి. ఇప్పుడు మీరు అందరూ ఒక వేదికగా ఐక్యంగా నిలిస్తే ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడం సులభం అవుతుంది. ప్రత్యేక డప్పు కళాకారుల సంఘం ఏర్పాటుకు నేను స్వయంగా ముందుండి కృషి చేస్తాను” అని తెలిపారు. అలాగే ఈ సమస్యలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డప్పు కళాకారుల కళాత్మక ప్రతిభను సంరక్షించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే విధంగా పథకాలను అందించేందుకు కృషి చేస్తానని కన్నన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డప్పు కళాకారులు, స్థానిక దళిత నాయకులు, యువజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది

**విజయవాడ :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండ్లాస్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినిలతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ లక్ష్మీశా, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డి.ఎం.హెచ్.ఒ సుహాసిని ర్యాలీలో పాల్గొన్నారు. ఐఎంఏ హాల్ నుంచి ఏలూరు రోడ్, అప్సర థియేటర్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని.. విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలని సూచించారు. మానసిక వ్యాధులతో బాధ పడేవారి సంఖ్య పెరుగుతోందన్నారు. ప్రపంచంలో 90 కోట్ల మంది మానసిక వ్యాధులుతో బాధ పడుతున్నారని మంత్రి వెల్లడించారు. వారిని ముందుగా గుర్తించకపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. మన దేశంలో 15 కోట్ల మంది మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నారని తెలిపారు. సమాజంపై కూడా వీరి ప్రభావం చాలా ఉందన్నారు. ఆర్థిక ప్రభావం కూడా ఒక ట్రిలియన్ డాలర్లుగా ఉందని అన్నారు. మానసిక వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని వ్యాఖ్యానించారు. పిల్లలపై కూడా అనేక విధాలుగా ఒత్తిడి పెరుగుతోందన్నారు. యువత, చిన్న పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. 2021లో 8067 మంది ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి చెప్పుకొచ్చారు. మానసిక వ్యాధులకు చికిత్స అందించేందుకు అవసరమైన సైకియాట్రిక్‌లు మన దగ్గర లేరన్నారు. లక్ష మందికి ముగ్గురు సైకియాట్రిక్‌లు అవసరం ఉంటే 0.75 శాతమే ఉన్నారని వివరించారు. ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తున్నామని.. దేశంలో ఏపీ మంచి వైద్యం అందించడంలో ముందున్నామని వెల్లడించారు. క్లినికల్ సైకాలజీ ఏర్పాటుకు ఇండ్లాస్‌కు అవకాశం ఇచ్చామన్నారు. మానసిక వ్యాధులపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. తొలి దశలోనే గుర్తించి సరైన వైద్యం ఇప్పించాలన్నారు. పిల్లలు బాగా ఎదగాలనీ కోరుకోవాలి.. కానీ ఒత్తిడి చేసి వారిని మానసికంగా ఇబ్బందులకు గురిచేయవద్దని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**వాటికి బానిస కావొద్దు: కలెక్టర్**

మానసిక ధృడత్వం నేడు చాలా ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీ శా అన్నారు. చాలా మంది చిన్న అంశాలకే ఒత్తిడికి గురి అవుతున్నారని.. నలుగురితో కలిసి ఉండలేక మెంటల్‌గా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి సమాజంలో సెల్‌ఫోన్ కూడా మానసిక వ్యాధులకు ప్రధాన కారణంగా చెప్పుకొచ్చారు. గేమ్స్, సోషల్ మీడియా ప్రభావం యువతపై బాగా ఉంటుందని.. వాళ్ల ప్రపంచం దాటి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. సమాజం మొత్తం ఈ తరహా ఘటనలపై ఆలోచన చేయాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్ గేమ్స్‌కు బానిస కాకుండా చూడాలని సూచించారు. సైకియాట్రిక్‌లు ద్వారా తొలి దశలో వైద్యం అందించేలా చూడాలని.. ప్రతి ఒక్కరూ మానసిక రుగ్మతలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీ శా వెల్లడించారు

## ‘అప్పుడు రూ. 99లకే “క్వార్టర్” ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి’

-మొదటిపేజీ తరువాయి

కురసాల కన్నబాబు ఆవిష్కరించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ‘గత ప్రభుత్వంలో 17 కళాశాలల్ని తీసుకువచ్చి ..ఐదు కళాశాలల్లో అడ్మిషన్లు పూర్తి చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌ది. పేదల పక్షాన జగన్... కార్పొరేట్ సంస్థల పక్షాన చంద్రబాబు ఉంటారని ప్రజలకు తెలుసు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. అన్ని వర్గాల నుండి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుకూలంగా మద్దత్తు కూడకట్టాలి నిర్ణయించారు. రచ్చ బండ కార్యక్రమం ద్వారా ప్రజలకు అన్ని విషయాలు తెలియజేస్తాం. మేధావులు,తటస్థుల వద్దకు వెళ్ళి మెడికల్ కళాశాలల్ని అమ్మేయ్యడం ఎంత దుర్మార్గమో చెబుతాం. నిన్న జగన్ పర్యాటనలో ప్రభుత్వ తీరు బ్రిటిష్ పాలనను మించిపోయింది. ఎన్నో రకాలుగా జగన్ పర్యటనను ఫెయిల్ చేయ్యలని చూశారు. ఎప్పుడు లేనంతగా జగన్ కోసం జనం ప్రభంజనంలా తరలి వచ్చారు. మలమూత్రాలు కలిసిన నీళ్ళు తాగాల్సిన దుస్థితి గిరిజన హస్టల్స్ లో ఉండడం దుర్మార్గం. గిరిజన విద్యార్థులకు త్రాగునీరు అందించలేని చంద్రబాబు విజన్ 2027 అంటున్నాడు.లి క్వాంటమ్ వ్యాలీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. పాడేరు లో ఒక మెడికల్ కళాశాల నిర్మించాలనే ఆలోచన 15 ఏళ్ళ ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు కు ఎందుకు రాలేదు. లిచంద్రబాబు కు అమ్మేయడం...దోచుకోవమే తెలుసు. మేము వస్తే రూ.99 లకు క్యాటర్ బాటిల్ ఇస్తామని చంద్రబాబు చెప్పాడు..ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి ఇస్తున్నాడు. ఒక ప్రతిపక్ష నేతగా...పార్టీ అధ్యక్షుడుగా వైఎస్ జగన్ విశాఖ వస్తే.. పోలీసు అధికారులు కూటమీ నేతల్లా మాట్లాడారు. వైఎస్ జగన్ మాజీ ముఖ్యమంత్రి. 2029 లో వైఎస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని పోలీసు అధికారులు గుర్తించండి’ అని హెచ్చరించారు.

## టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులతో రండి

-మొదటిపేజీ తరువాయి

ఆ కంపెనీ ప్రతినిధులు డాక్టర్ చక్రవర్తి, సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని సీఎం చంద్రబాబు నేతత్వంలో కూటమి ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను తక్షణమే అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురావడంతో ఆ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడిందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున టెక్స్ టైల్స్ పార్క్ లో నిర్మాణం చేపట్టామన్నారు. అనంతరం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు.

## నార్కోటిక్స్, యాంటీబయాటిక్స్ వినియోగంపై అవగాహన
### ఫార్మా ట్రేడర్స్‌కు జీఎస్టీ 2.0 మార్గదర్శకాలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబరు 10:**
కుప్పం పట్టణంలో కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫార్మా ట్రేడర్లు, మెడికల్ షాపులు, ఔషధ వ్యాపారుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్, యాంటీబయాటిక్స్ సరైన వినియోగం, అలాగే ఔషధ వ్యాపార రంగంలో అమలు కానున్న జీఎస్టీ 2.0 మార్గదర్శకాలపై విస్తృత చర్చ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సురేష్ బాబు, కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్, టిటిడి బోర్డు సభ్యులు శాంతా రామ్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ నార్కోటిక్ మరియు మానసిక ప్రభావం కలిగించే మందుల దుర్వినియోగం సమాజానికి తీవ్ర ముప్పు అని తెలిపారు. ఇలాంటి మందుల విక్రయంలో ఫార్మసిస్టులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించడం చట్టవిరుద్ధమని, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడడంలో ఇది కీలకమని పేర్కొన్నారు. యాంటీబయాటిక్స్ అధిక వినియోగం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సమస్యపై ప్రత్యేక అవగాహన కల్పించారు. వైద్యులు సూచించిన విధంగానే యాంటీబయాటిక్స్ వాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ 2.0 అమలుతో ఫార్మా వ్యాపార రంగంలో జరగనున్న మార్పులు, డిజిటల్ ఇన్వాయిసింగ్, పన్ను పారదర్శకత, లైసెన్సింగ్ నిబంధనలపై వాణిజ్య పన్ను శాఖ అధికారులు వివరించారు. వ్యాపారులు కొత్త విధానాలను సక్రమంగా అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫార్మసిస్టులు, మెడికల్ ప్రతినిధులు, ఔషధ వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీడీవో వనజ



**ఎస్ఆర్‌పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 10:** వర్షాల పట్ల ఎస్ఆర్‌పురం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఆర్ పురం ఎంపీడీవో వనజ అన్నారు గురువారం రాత్రి కురిసిన అతి భారీ వర్షానికి ఎస్ఆర్ పురం మండలంలో పాతపాలెంవాగు జిఎంఆర్‌పురం వాగు పాపిరెడ్డి పల్లి వాగు ఎగవకమ్మకండిగా వాగు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నది, గ్రామాల్లో ప్రజల్లో పిల్లలు, నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు నీటి ప్రవాహంలోకి వెళ్లకూడదు అని తెలిపారు. అలాగే మండలలో ఉన్న సచివాలయ సిబ్బందిని గ్రామంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా సచివాలయ సిబ్బంది, మండల అధికారులు అందుబాటులో ఉంటామని తెలిపారు.

### హోం మంత్రి అనిత పర్యటనను

## విజయవంతం చేయండి : ఎంపీ దగ్గుమల్ల



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:** రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత పర్యటనను విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు అన్నారు శుక్రవారం సాయంత్రం వెదురు కుప్పం మండలం దేవలంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు ఘటనపై అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించడానికి హోంశాఖ మంత్రి అనిత సుమారు పదిమంది ఎమ్మెల్యేలు ఎంపీలు పాల్గొంటారు కావున టిడిపి నాయకులు కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ తెలియజేశారు అలాగే సభా స్థలాన్ని ఏర్పాట్లను చిత్తూర్ ఎంపీ దుర్గమల్ల ప్రసాదరావు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పిఏ చంద్రశేఖర్ చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, టిడిపి యువ నాయకుడు హరీష్ యాదవ్, వెదురు కుప్పం మాజీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి తలారి రెడ్డప్ప,సోక్రటీస్ స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్, పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు టిడిపి జిల్లా నాయకుడు రాజశేఖర్ నాయుడు బ్రహ్మయ్య నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

## మాతృత్వ అభియాన్ మానసిక ఆరోగ్యంపై అవగాహన



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10 :** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు,డిప్యూటీ డీఎంహెచ్ఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం, హైరిస్క్ గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు,లింగ నిర్ధారణ నిషేధం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమని, డిప్రెషన్, ఆందోళన, భయం, నిద్రలేమి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ,హెల్త్ సూపర్వైజర్లు కామ రాజు, పుష్ప,ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

### తిరుచానూరు తిరుపతికి

## క్లస్టర్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి

**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:**




తిరుపతి రైల్వే స్టేషన్‌లో పెరుగుతున్న రద్దీని తగ్గించేందుకు దక్షిణమధ్య రైల్వే తిరుచానూరు రైల్వే స్టేషన్‌ను క్లస్టర్ స్టేషన్‌గా అభివృద్ధి చేసింది, అని రైల్వే సిసిఐ శ్రీకాంత్ అన్నారు. సుమారు ?120 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు పూర్తి చేసి, దశలవారీగా తిరుచానూరు నుండి రైళ్లు నడపడం ప్రారంభమైంది. ప్రథమ దశలో చెన్నై, అరక్కోణం దిశలకు రెండు రోజువారీ రైళ్లు తిరుచానూరు నుండి నడుస్తుండగా, సుమారు10 జతల ప్రత్యేక రైళ్లు కూడా ఇక్కడినుంచే నడపాలని రైల్వే నిర్ణయించింది. తిరుచానూరు స్టేషన్ తిరుపతికి 6 కిలో మీటర్లు, రేణిగుంటకు 3 కిలోమీటర్ల దూరంలో ఉండి,భక్తుల రాక పోకలకు సౌకర్యంగా ఉంది. భవిష్యత్తులో పిట్‌లైన్లు, స్టేబ్లింగ్ లైన్లు ఏర్పాటు చేసి, తిరుపతి స్టేషన్‌పై ఉన్న ఆపరేష నల్ ఒత్తిడిని తగ్గించాలనే ప్రణాళికను రైల్వే శాఖ రూపొందిస్తోంది. తిరుపతి బదులు తిరుచానూరులో నుంచి వీక్లీ రైళ్లు ఎస్సి ఆర్ఆర్ కీలక నిర్ణయం. దక్షిణ మధ్య రైల్వే తిరుపతి నుంచి నడిచే 10 వారపు ప్రత్యేక రైళ్లు ఇకపై తిరుచానూరు స్టేషన్ నుంచి నడపనున్నట్లు ప్రకటించింది. ఆపరేషనల్ కారణాల వల్ల ఈ నిర్ణయంతీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్9 నుంచి దశలవారీగా అమల్లోకి వస్తుంది. ఈ మార్పువల్ల జల్నా, చర్లపల్లి, సికింద్రాబాద్, నాందేడ్ వెళ్లే రైళ్లు ప్రభావితమవనున్నాయి. కొత్త షెడ్యూల్ ప్రకారం రైళ్లు తిరుచానూరులో చేరుకొని బయలుదేరు సమయాలు మార్చినా, మధ్యలోని స్టేషన్ల టైమింగ్స్‌లో మార్పు ఉండదని రైల్వే అధికారులు స్పష్టంచేశారు. ప్రయాణికులు తిరుచానూరు స్టేషన్ సవరించిన సమయాలను ముందుగానే చెక్ చేసుకోవాలని, ఎస్సిఆర్ సూచించింది.

### కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో

# అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 10:** కుప్పం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్ర తిపత్తి)లో సుస్థిర అభివృద్ధి కోసం స్మార్ట్ సిస్టమ్స్ – ఆధునిక కంప్యూటేష నల్ పద్ధతుల వినియోగం అనే అంశంపై నిర్వ హించిన మొదటి అంతర్జాతీయ సదస్సు (ఐసిఎస్ఎస్‌ఏ – 2025) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సు అక్టోబర్ 10 మరియు 11 తేదీలలో సర్ సి.వి. రమణ ఆడిటోరియం (అబ్దుల్ కలాం బ్లాక్)లో జరుగుతోంది. ఈ సదస్సు ఎకలవ్య ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించబడింది. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని సదస్సు ను విజయవంతం చేశారు. సదస్సు ప్రారంభ కార్యక్రమానికి కళాశాల స్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.సి. నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. సునీల్ రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర్ బాబు, కార్య దర్శి ఎన్. సాగర్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. బాస్క రన్, ఆర్ అండ్ డి డైరెక్టర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ జి.ఎన్. కొండండరామయ్య, ఈఈ ఈ విభాగాధిపతి డాక్టర్ వి.శేఖర్, సిఎస్ ఈ విభాగాధిపతి, కో కన్వీనర్ డాక్టర్ కె. లోగేష్, ఈసీఈ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్, కో కన్వీనర్ డాక్టర్ పి.అజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాన అతిథిగా హాజరైన ఐఐటిఇఈ కంప్యూటర్ సొసైటీ హైదరా బాద్ ట్రెజరర్ డాక్టర్ కడియాల రమణ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ఈ తరహా సదస్సులు విద్యార్థులు, పరిశోధకులలో కొత్త ఆవిష్కరణలకు ప్రేరణ కలిగిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధి సాధనలో స్మార్ట్ సిస్టమ్స్ వినియోగం భవిష్యత్తుకు మార్గదర్శకమ ని,విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. సదస్సు సందర్భంగా పలు దేశాల నుండి వచ్చిన పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారు. రెండు రోజుల పాటు నడిచే ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి అంశాలపై వివిధ సెషన్లు జరుగనున్నాయి. కళాశాల నిర్వహణ మండలి ప్రతినిధులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సాంకేతిక నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా ఆధునిక కంప్యూటేష నల్ పద్ధతులను వినియోగించి సుస్థిర అభివృద్ధి సాధనలో వినూత్న పరిశోధనలకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు.

## పీఈఎస్ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం

### ర్యాగింగ్‌పై సున్నా సహనం






**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబరు 10:** కుప్పం పీఈఎస్ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్, డీన్ డాక్టర్ హెచ్ఆర్ కృష్ణ రావు అధ్యక్షత వహించారు. గుడుపల్లి పోలీస్ స్టేషన్ ఉప ఇన్‌స్పెక్టర్ డిశ్రీనివాసులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, కమిటీ సభ్యులు, సీనియర్ విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాన్ని ప్రారంభించిన డాక్టర్ కృష్ణరావు మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్‌పై సున్నాసహన విధానంఅమలులో ఉందనిస్పష్టంచేశారు. ర్యాగింగ్ ఏ రూపంలోనైనా మాటలతో, శారీరకంగా లేదా మానసికంగా అసలు సహించబడదని ఆయన తెలిపారు. సీనియర్ విద్యార్థులు కొత్త విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, హాస్టళ్లలో, తరగతి గదుల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పాలని సూచించారు. విద్యార్థుల మధ్య పరస్పర గౌరవం, వృత్తి నైతిక విలువలు, సమానత్వం పాటించడం వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తరువాత మాట్లాడిన డి శ్రీనివాసులు ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టపరమైన పరిణామాలను వివరించారు. ర్యాగింగ్ నేరంగా పరిగణించబడుతుందని, దానికి పాల్పడిన వారికి జైలు శిక్ష, సస్పెన్షన్ లేదా బహిష్కరణ వంటి కఠిన చర్యలు తప్పవని తెలిపారు. విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, క్యాంపస్ మొత్తం పోస్టర్లు, హెల్ప్‌లైన్ నంబర్ల ప్రదర్శన, హాస్టళ్లలో, ముఖ్యప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, 24 గంటల హెల్ప్‌లైన్ వంటి చర్యలు ఉన్నాయి. అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు మాట్లాడుతూ పీఈఎస్ వైద్య కళాశాల ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా కొనసాగేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సంకల్పించారు. విద్యార్థుల భద్రత, గౌరవం, సౌహార్ద వాతావరణం కోసం కళాశాల అంకితభావంతో పనిచే స్తుందని పేర్కొన్నారు. సమావేశం ముగిం పు సందర్భంగా అన్ని సభ్యులు విద్యార్థుల రక్షణ, గౌరవం, ర్యాగింగ్ నిర్మూలనకు కట్టుబడి ఉండేలా ప్రమాణం చేశారు.

### శ్రీకాళహస్తి కో ఆపరేటివ్

## టౌన్ బ్యాంకు నూతన కార్యవర్గం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 10:** శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు నూతన కార్యవర్గం. శ్రీకాళహస్తి శుక్రవారం కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షులు చైర్మన్ ఖాద్దరు బాషా, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం మహేష్ కల్యాణ మండపం నందు జరిగింది. శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాద్దరు బాషా, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, కోలా ఆనంద్ పాల్గొన్నారు. శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఎస్. ఖాదర్ బాషా చైర్మన్, పాలకమండలి సభ్యులుగా ఏ.మురళి, ఎం దొరబాబు, ఏ.బాబు, పి.ఆర్ముగం, పి.రాంబాబు, కే.అనిల్ కుమార్, ఎన్.గోవర్ధన్, పి. కవిత. నిజాయితీకె బొజ్జల కుటుంబం పెద్ద పీట వేస్తారని మరోసారి రుజువు చేసిన ఎమ్మెల్యే బొజ్జల.మైనారిటీలను చైర్మన్గా చేసిన బొజ్జలకు ప్రత్యేక ధన్యవా దములు తెలిపిన ముస్లిం మైనారిటీ సోదరులు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్న నుంచి మా కుటుంబా నికి అండగా ఉండి టీడీపీ పార్టీకి విధేయు డుగా ఉన్న సీనియర్ కార్యకర్త అతి సామాన్యమైన వ్యక్తి మా కుటుంబ సభ్యు డైనటు వంటి ఖాదర్ భాషా చైర్మన్గాచూడడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన మాతోటి కుటుంబ సభ్యులందరికీ ధన్య వాదాలు తెలిపారు, టౌన్ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి బ్యాంకు అభి వృద్ధికి పాటుపడి తద్వారా శ్రీకాళహస్తి ప్రజలకు లబ్ధి చేకూరేలా పనిచేయాలని కోరారు.ఇదే రీతిలో రాబోయే రోజులలో కూడా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ప్రతి ఒక్కరిని ఉన్నత స్థాయిలో నిలబెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ధనంజయులు చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల నిరసన

### -మహదేవయ్యను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబరు 10** కుప్పం పట్టణంలోని పోస్టాఫీస్ ఎదుట శుక్రవారం పోస్టల్ ఉద్యోగులు నిరసనకు దిగారు. పోస్టల్ యూనియన్ నేషనల్ జనరల్ సెక్రటరీ మహదేవయ్యను సేవల నుండి తొలగించడం దారుణమని, ప్రభుత్వం కక్షపూరిత చర్యగా ఈ నిర్ణయం తీసుకుందని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహదేవయ్యను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, ఆయనపై విధించిన చర్యలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పోస్టల్ ఉద్యోగులపై పడుతున్న అధిక పని భారాన్ని తగ్గించాలని, కనీస వేతనాలు, భత్యాలు సకాలంలో అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు మాట్లాడుతూ పోస్టల్ సేవల్లో సమర్థతకు ప్రతీకగా నిలిచిన మహదేవయ్యను విధుల నుండి తొలగించడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య. ప్రభుత్వం కక్షతో వ్యవహరిస్తే దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు చెలరేగుతాయి అని హెచ్చరించారు. మహదేవయ్యను తిరిగి విధుల్లోకి తీసుకునేంత వరకు నిరసన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవకుల యూనియన్ అధ్యక్షుడు నరసింహులు, బ్రాంచ్ కార్యదర్శి కార్తీక్, సహాయ కార్యదర్శి కోదండ, ఉపాధ్యక్షుడు శివ సుబ్రహ్మణ్యం, లోకేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. పోస్టాఫీస్ ఎదుట జరిగిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పోస్టల్ ఉద్యోగులు, గ్రామీణ డాక్ సేవకులు పాల్గొని నినాదాలతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143